పత్రికాప్రకటన కాకినాడ, 7.6.2018

ఓటరు జాబితాల ప్రీ రివిజన్ కార్యక్రమాలలో భాగంగా ఉపాధి హామీ కూలీలు, మహిళా సంఘాలు, రేషన్ కార్డు దారులు, సాంఘిక బధ్రతా పింఛను దారుల కుటుంబాలలో అర్హు లైన ప్రతి ఒక్కరూ ఓటు నమోదు పొందేట్లు స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రా అధికారులను ఆదేశించారు.

గురువారం ఉదయం జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రా ఓటరు నమోదు అధికారులు (ఈఆర్ఓలు), తహశిల్దారులతో దృశ్యశ్రవణ సమావేశం నిర్వహించి జిల్లాలో ఓటరు జాబితాల సంక్షిప్త సవరణ ప్రక్రియకు ముందుగా నిర్వహించాల్సిన ప్రీ రివిజన్ కార్యక్రమాలపై ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల కమీషన్ సూచనల ప్రకారం ప్రతి వెయ్యి మంది జనాభాలో 720 నుండి 750 మంది ఓటర్లు ఉండాలని, ఈ నిష్పత్తి జిల్లాలోని అన్ని నియోజకవర్గాల ఓటరు జాబితాలలో ప్రతిబింబిచేలా జిల్లాలో ప్రీ రివిజన్ కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఇందులో భాగంగా జిల్లాలోఉపాధి హామీ పథకం, పౌర సరఫరాలు, స్వయం సహాయ బృందాలు, పింఛన్ల అంశాలు స్పృశిస్తున్న కుటుంబాల సమాచారాన్ని ఓటరు జాబితా వివరాలతో పరిశీలన చేసి ఆయా కుటుంబాలలో ఇంకా నమోదు కాని అర్హు లైన వారి నందరిని ఓటర్లుగా నమోదు చేయాలని ఆదేశించారు. అలాగే ఈ కుటుంబాలలో శాశ్వత వలస వెళ్లిన, చనిపోయిన ఓటర్ల పేర్లను తొలగించి జాబితాలను శుద్ధీకరించాలన్నారు. జిల్లాలోని ఉపాధి హామీ పనులు జరుగుతున్న ప్రదేశాలలో ఫీల్డ్ అసిస్టెంట్‌లు ఆ ప్రాంత ఓటరు జాబితాలను కూలీలకు చదివి వినిపించి, కూలీల కుటుంబాలలో అర్హత ఉండి జాబితాలలో లేని వారిని నమోదు కొరకు, మృతి, శాశ్వత వలసల కారణంగా తొలగింపు కొరకు గుర్తించి తహశిల్దారులకు తెలియజేయాలని ఆదేశించారు. సోమవారం నుండి వారం రోజులపాటు జిల్లాలోని అన్ని గ్రామ సమాఖ్యల సమావేశాలు నిర్వహించి సభ్య మహిళల కుటుంబాలలో కొత్తగా నమోదు చేయవలసిన వారిని, తొలగించాల్సిన వారిని గుర్తించాలన్నారు. జిల్లాలోని అన్ని రేషన్ దుకాణాలలో డీలర్లు, విఆర్ఓలు సంబంధిత ప్రాంత ఓటరు జాబితాలను కీ రిజిష్టరులోని సమాచారంతో పరిశీల చేసి ఆయ కార్డుదారుల కుటుంబాల వ్యక్తుల నమోదు, తొలగింపులను గుర్తించాలని ఆదేశించారు. అలాగే అన్ని గ్రామాలు, వార్డులలో సామాజిక భద్రతా పింఛన్లు పంపిణీ చేస్తున్న కార్యదర్శులు, ఇతర సిబ్బందికి సంబంధిత ఓటరు జాబితా సంగ్రహాలను అందజేసి పింఛనుదార్ల కుటుంబాలలోని అర్హు లైన ఓటరు సమాచారన్ని సేకరించాలని ఆదేశించారు. ఈ నాలుగు అంశాల ద్వారా సేకరించిన సమాచారాన్ని ఆయా శాఖలు సంబంధిత తహశిల్దారులకు అందజేయాలని, వాటిపై తహశిల్దారులు విఆర్ఓల ద్వారా ఇంటింటి సందర్శతో పరిశీలన నిర్వహించి అర్హు లైన వారిని ఓటర్లుగా నమోదుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అన్ని నియోకవర్గాల పరిధిలో ఉన్న డిగ్రీ, ఆపై స్థాయి కళాశాలల యాజమాన్యాల నుండి అడ్మిషన్ డేటా ఆధారంగా 1.1.2018 నాటికి ఓటు హక్కు వయస్సు కలిగిన విద్యార్థుల సమాచారాన్ని ఈఆర్ఓలు సేకరించి అర్హులైన వారందరినీ ఓటర్లుగా నమోదు చేయాలని ఆదేశించారు. ఓటరు నమోదు ప్రక్రియలో అన్ని కళాశాల యాజమాన్యాలు ప్రజాస్వామ్యం పట్ల తమ వంతు బాధ్యతను తప్పక నిర్వర్తించాలని, సహకరించ కుంటే తీవ్రంగా పరిగణిస్తామని స్పష్టం చేశారు. అర్హులైన ప్రతి వ్యక్తిని జాబితాలో నమోదు చేయాలని, వివిధకారణాలపై తొలగింపులు జరపవలసినపుడు సమగ్రమైన పరిశీలన జరిపిన తరువాతే తొలగించాలని ఆదేశించారు. జనాభా, లింగ, వయో నిష్పత్తులను పాటిస్తూ స్వచ్ఛమైన ఓటరు జాబితాల రూపొందించాలని ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలను జిల్లా కలెక్టర్ కోరారు.

ఈ సమావేశంలో డిఆర్ఓ ఎస్‌విఎస్ సుబ్బలక్ష్మి, డిఆర్ఓఏ పిడిఎస్.మల్లిబాబు, డ్వామా పిడి బి.రాజకుమారి, ఈఆర్ఓలు, తహశిల్దారులు పాల్గొన్నారు.

(సమాచార శాఖచే జారీ)